


Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 88 | మంగళవారం 26 ఆగస్టు 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## వెనుజులా సరిహద్దుల్లో అమెరికా సైన్యం మోహరింపు

- మాదక ద్రవ్యాల నియంత్రణ పేరుతో బెదిరింపు
- చమురు నిల్వలపై కన్ను
- కరేబియన్ సముద్రంలో ఉద్రిక్తత

కరాకస్ –సూర్య వాస్తవం, ఆగస్టు 25:

వెనుజులా సరిహద్దుల్లో అమెరికా సైన్యాన్ని మోహరించింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోదించడానికి 3 యుద్ధనౌకలు, 2 వేల మెరైన్‌లతో సహా 4 వేల మంది సైనికులు, ఒక అణు జలాంతర్గామి, నిఘా విమానాలు వెనుజులాకి సమీపంలోని కరేబియన్ సముద్రంలో సిద్ధంగా ఉన్నాయని అమెరికా బెదిరించింది. దీనికి ప్రతిస్పందనగా వెనిజులా 45 లక్షల సభ్యులున్న జనరక్షక దళాన్ని (బొలివేరియన్ నేషనల్ మిలీషియా) పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసింది. అమెరికా చర్యను వెనుజులా అధ్యక్షుడు నికోలాస్ మాదురో ఖండించారు. ఇది అసంబద్ధమైన బెదిరింపుగా పేర్కొన్నారు. తమ అంతర్గత భద్రత రీత్యా జాతీయ ప్రతిఘటన దళాన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మదురోకు మాదక ద్రవ్యాలను అక్రమ రవాణా చేసే కార్డెల్ డి లాస్ సోల్స్‌తో

- మిగతా 2లో..



## అమెరికా 50 శాతం సుంకాలు...

- నేడు పీఎంవోలో కీలక సమావేశం
- భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా
- నేటి నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం
- రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

2లో

## భారతదేశం-ఫిజీ రక్షణ సహకార కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

- ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి మాస్టర్ ప్లాన్!
- ఫిజి ప్రధాని రబుకాతో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ –సూర్య వాస్తవం, ఆగస్టు 25:

దేశ రాజధానిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ఫిజి ప్రధాని సిత్తివే లిగామమద్ రబుక మధ్య విస్తృత చర్చల తర్వాత రక్షణ సహకారాన్ని విస్తరించడానికి భారతదేశం మరియు ఫిజి సోమవారం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేశాయి. ఈ ప్రాజెక్ట్ గ్లోబల్ సౌత్ మరియు విస్తృత ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారతదేశం యొక్క బలమైన వ్యూహాత్మక ఎత్తుగడను సూచిస్తుంది, ఇక్కడ చైనా ఆధిపత్యాన్ని కోరుకుంటుంది. రక్షణ,



భద్రతా రంగంలో పరస్పర సహకారాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించామని ప్రధాని మోదీ సంయుక్త విలేకరుల సమావేశంలో అన్నారు. దీని కోసం

- మిగతా 2లో..

## పర్యావరణ సంరక్షణ గురించి మరచిపోకూడదు

- ప్రజలకు సీఎం సిద్ధరామయ్య పిలుపు!

బెంగళూరు –సూర్య వాస్తవం, ఆగస్టు 25 :

గౌరీ–గణేష్ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గౌరీ పండుగ, దేశం మొత్తం గణేష్ పండుగను జరుపుకుంటోంది. దేశ ప్రజలు దీని కోసం విస్తృతమైన సన్నాహాలు చేశారు మరియు దీనిని ఎంతో ఉత్సాహంగా మరియు ఉత్సాహంగా జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. మార్కెట్లో వివిధ విగ్రహాలు ప్రదర్శించబడ్డాయి మరియు భారీ కొనుగోళ్లు జరిగాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, మొదటి పూజ అయిన విఘ్న విశాఖ వేడుకలకు అవసరమైన



అన్ని సన్నాహాలు చేయడంలో ప్రజలు బిజీగా ఉన్నారు. ఇదిలా ఉండగా, గౌరీ–గణేష్ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దేశ ప్రజలకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జలచరాలకు,

- మిగతా 2లో..

## ఆక్స్‌ఫర్డ్ తరహాలో ఓయూ

- డిసెంబర్‌లో మీటింగ్ పెట్టండి..మళ్లీ వస్తా
- మీకు కావాల్సిన నిధులు మంజూరు చేస్తా
- యూనివర్సిటీ అభివృద్ధిని అడ్డుకునే వారిని ఓడించండి
- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఓయూను బతకనివ్వదు
- 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ
- ఓయూలో వివిధ శంకుస్థాపన కార్యక్రమాల్లో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ –సూర్య వాస్తవం, ఆగస్టు 25

ఉస్మానియా యూనివర్సిటీని ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం విశ్వవిద్యాలయంలో రూ.90 కోట్లతో నిర్మించిన దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన ఆయన అనంతరం డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయం తరహాలో సకల వసతులు సమకూర్చేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకోసం యూనివర్సిటీకి చెందిన పలువురు సభ్యులుగా నిపుణుల కమిటీని వేయాలని సూచించారు. అభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూర్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ”తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ. తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివి. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఇక్కడ చదువుకున్న వారే. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది ఈ యూనివర్సిటీలోనే. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఇది. కొంతమంది రాజకీయ నాయకులు

- మిగతా 2లో..



## ముగ్గురు ఏపీ హైకోర్టు జడ్జిల బదిలీ

- సుప్రీంకోర్టు కొలీజియం కీలక నిర్ణయం

అమరావతి– సూర్య వాస్తవం, ఆగస్టు 25

జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ డి రమేశ్, జస్టిస్ శుభేందు సమంతలు మళ్లీ ఏపీ హైకోర్టుకు దేశంలోని హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీపై సుప్రీంకోర్టు కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 14 మంది హైకోర్టు న్యాయమూర్తుల బదిలీకి కొలీజియం సిఫారసు చేయగా, వీరిలో ముగ్గురు న్యాయమూర్తులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రానున్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలో నిన్న సమావేశమైన కొలీజియం, గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి. రమేశ్, కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్

2లో

## మండలానికో జన ఔషధి స్టోర్

- అమరావతిలో నేచరోపతి యూనివర్సిటీ
- త్వరలో ఎన్టీఆర్ బేబి కిట్స్
- వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు



అమరావతి –సూర్య వాస్తవం, ఆగస్టు 25

ప్రతి మండలంలోనూ జన ఔషధి స్టోర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖపై సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చర్య ద్వారా పేదలపై భారం తగ్గుతుందని చెప్పారు. జన ఔషధి స్టోర్లు పెట్టేందుకు బిసి కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని ఆదేశం చారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న వైద్య కళాశాలల పురోగతిపై ఆరా తీశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి వెయ్యిమందికి 3 బెడ్లు ఉండాలని సూచించిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దీని ప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు

- మిగతా 2లో..



## ‘తల్లికి వందనం’ పథకానికి నిధులు విడుదల

- తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులకు మంత్రి నారా లోకేశ్ ఆమోదం
- మొత్తం రూ. 325 కోట్లు మంజూరు చేస్తూ లోకేశ్ కీలక నిర్ణయం
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లులకు ఆర్థిక చేయూత
- త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ - వేలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# పర్యావరణ సంరక్షణ గురించి మరచిపోకూడదు

(మొదటి పేజీ తరువాయి)

పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలతో తయారు చేసిన గణేశ విగ్రహానికి బదులుగా పూర్తిగా మట్టితో తయారు చేసిన పర్యావరణ అనుకూల గణేశుడిని పూజించాలని వారు పిలుపునిచ్చారు. ఈ పండుగను ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకుందాం, పర్యావరణాన్ని జాగ్రత్తగా చూసుకోవడం మర్చిపోవద్దు. అడ్డంకులను తొలగించే గణేశుడు మీ కష్టాలన్నింటినీ తొలగించి, మీకు ఆనందం మరియు శ్రేయస్సును ప్రసాదించుగాక అని ఆయన అన్నారు.

### భారతదేశం-ఫిజీ రక్షణ సహకార

# కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఫిజి సముద్ర భద్రతా సామర్థ్యాలను పెంపొందించడానికి భారతదేశం శిక్షణ మరియు పరికరాలను అందిస్తుందని ఆయన అన్నారు.

ఫిజీ ప్రధానమంత్రిగా ఆదివారం తొలిసారి ఢిల్లీకి చేరుకున్న రబుక సమక్షంలో ఫిజీ, భారతదేశం రక్షణ, విపత్తు నిర్వహణ, విద్య, క్రీడలు సహా వివిధ రంగాలలో ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. స్వేచ్ఛాయుతమైన మరియు సురక్షితమైన ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని నిర్ధారించడంలో ఫిజీని భారతదేశం కీలక భాగస్వామిగా భావిస్తోంది. “భారతదేశం మరియు ఫిజీలు మహాసముద్రాల అవతల ఉండవచ్చు, కానీ మా ఆకాంక్షలు ఒకే పడవలో ప్రయాణిస్తాయి” అని మోడీ పరస్పర విలువలు మరియు వ్యూహాన్ని నొక్కి చెప్పారు.

### ముగ్గురు ఏపీ హైకోర్టు

# జడ్జిల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

శుభేందు సమంతలను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. వీరి బదిలీకి సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. వీరు ముగ్గురు గతంలో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తులుగా సేవలు అందించిన వారే కావడం గమనార్హం. మరో విశేషం ఏమిటంటే వీరిలో ఇద్దరు న్యాయమూర్తులు ఏపీకి చెందిన వారు కావడం. జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్: విజయనగరం జిల్లా పార్వతీపురంకు చెందినవారు. విశాఖపట్నంలోని ఎంవీపీ లా కళాశాలలో న్యాయ విద్య పూర్తి చేసిన ఆయన, 1988 నుంచి న్యాయవాదిగా కెరీర్ ప్రారంభించారు. 2002లో జిల్లా సెషన్స్ జడ్జిగా ఎంపికయ్యారు. 2015 నుంచి 2018 వరకు ఉమ్మడి హైకోర్టులో రిజిస్ట్రార్ జనరల్‌గా సేవలందించారు. 2019 లో ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులై, తర్వాత గుజరాత్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఇప్పుడు మరోసారి ఏపీ హైకోర్టుకు రానున్నారు.

జస్టిస్ డి. రమేశ్: చిత్తూరు జిల్లా మదనపల్లి మండలంలోని కమ్మపల్లికి చెందినవారు. నెల్లూరులోని వీఆర్ లా కళాశాలలో న్యాయశాస్త్రం అభ్యసించిన ఆయన, 1990లో న్యాయవాదిగా చేరారు. ప్రభుత్వ న్యాయవాదిగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించిన తర్వాత 2020లో ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023లో అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఇప్పుడు ఆయన తిరిగి ఏపీకి బదిలీ అయ్యారు.

జస్టిస్ శుభేందు సమంత: పశ్చిమ బెంగాల్‌కు చెందినవారు. కోల్‌కతా యూనివర్సిటీలో న్యాయ విద్యను పూర్తిచేసి తమ్లుక్ కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. తర్వాత న్యాయాధికారిగా ఎంపికై పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. సీబీఐ ప్రత్యేక న్యాయస్థాన జడ్జిగా, కోల్‌కతా సిటీ సెషన్స్ కోర్టు చీఫ్ జడ్జిగా పనిచేసిన ఆయన, 2022లో హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

### వెనుజులా సరిహద్దుల్లో

# అమెరికా సైన్యం మోహరింపు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధముందని, ఈ నెల మొదటి వారంలో మదురోను పట్టిస్తే 5 మిలియన్ డాలర్లు (సుమారు 40 కోట్ల రూపాయలు) బహుమానం ఇస్తామని అమెరికా ప్రకటించింది..

**”మత్తుమందు” ఆరోపణలకు రుజువులేవీ?**

అమెరికా ఆరోపణలకు విశ్వసనీయమైన రుజువులు లేవని అంతర్జాతీయ డేటా సూచిస్తోంది. అమెరికా డేటా సంస్థ యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ ( యుఎన్ఒడిసి) ప్రకారం ప్రపంచంలో మత్తుమందు ఉత్పత్తి, వ్యాపారం కొలంబియా, పెరూ, ఈక్వడార్ దేశాల్లో అధికం.. వెనిజులాలో మత్తుమందు ఉత్పత్తి కేంద్రాలు లేవు. కొలంబియన్ మత్తుమందులో కేవలం 5% మాత్రమే వెనిజులా ద్వారా రవాణా అవుతుందని యుఎన్ఒడిసి నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచంలో అత్యధికంగా మాదక ద్రవ్యాలను వినియోగించేది, డిమాండ్ చేసేదీ అమెరికానే. సరఫరా చేసేది దక్షిణ అమెరికాలోని దాని మిత్రదేశాలని వెనుజులా వర్గాలు విమర్శిస్తున్నాయి.

**అసలు కారణం ఏమిటి?**

అమెరికా సైన్యం మోహరింపునకు రెండు ప్రధాన కారణాలున్నాయి. వెనిజులా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలున్న దేశం. తన అనుకూల ప్రభుత్వాన్ని వెనుజులాలో అధికారంలోకి తీసుకొచ్చి, తద్వారా ఈ వనరులను కాజేయాలని అమెరికా చూస్తుంది. వెనుజులాలోని మదురో ప్రభుత్వం అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా నిలబడింది. తమ దేశ ప్రయోజనాలే ముఖ్యమని ప్రకటించింది. ఈ నేపథ్యంలో రష్యా, చైనా వంటి అమెరికా ప్రత్యర్థులతో సంబంధాలు పెంచుకుంది. దీన్ని సహించలేకే అమెరికా తన సైన్యాన్ని మోహరించిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**అమెరికా చర్యలకు పలు దేశాల ఖండన**

అమెరికా సైన్యాన్ని మోహరించడాన్ని పలు దేశాలు ఖండించాయి. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్బామ్ తీవ్రంగా నిరసించారు. ”దురాక్రమణకు వ్యతిరేకం. ఇది మా రాజ్యాంగంలోనే ఉంది” అని స్పష్టం చేశారు. అమెరికా చర్యలను నిరసిస్తూ వెనిజులాలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. బ్రెజిల్, మెక్సికో, చిలీ కమ్యూనిస్టు పార్టీలు అమెరికా చర్యను ఖండించాయి. ఈ ఉద్రిక్తతలతో వెనుజులాతో ఆర్థిక, ఇంధన సంబంధాలున్న కరేబియన్ దేశాలు వాణిజ్యం, చమురు సరఫరాలకు అంతరాయం కలుగుతుందని, ఈ ప్రాంతంలో అస్థిరత ఏర్పడుతుందని ఆ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# ఆక్స్‌ఫర్డ్ తరహాలో ఓయూ

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఈ విశ్వవిద్యాలయం ముందుకు తీసుకెళ్లింది. మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి ఈ యూనివర్సిటీకి చెందిన విద్యార్థే. ఎంతో మంది మేధావులను అందించిన ఘన చరిత్ర ఉస్మానియా యూనివర్సిటీ సొంతం” అని సీఎం కొనియాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ విద్యాలయాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందని ఆరోపించారు. దీనికి పూర్వ వైభవం తీసుకువస్తామని ప్రకటించారు. ఆ క్రమంలోనే చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని గుర్తు చేశారు. 108 ఏండ్ల చరిత్రలో దళితుడు వైస్ ఛాన్స్‌లర్ కాలేదనీ,. ప్రస్తుతం తమ ప్రభుత్వం దళితుడిని వీసీగా నియమించిందని పేర్కొన్నారు. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రావాలని ఆకాంక్షించారు.

**యువత రాజకీయాల్లోకి రావాలి..**

దేశానికి యువ నాయకత్వం అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ”దేశంలో 60 శాతం జనాభా 35 ఏండ్ల లోపు వారే. ఇది మన దేశ సంపద. 21 ఏండ్ల వయసులో ఐఏఎస్‌లు దేశానికి సేవలందిస్తున్నప్పుడు%Ō% శాసనసభలో అడుగు పెట్టేందుకు 35 ఏండ్ల వయోపరిమితి ఎందుకు?” అని సీఎం ప్రశ్నించారు. వయోపరిమితిని 21 ఏండ్లకు ఎందుకు తగ్గించకూడదో ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించారు. యూనివర్సిటీలు చదువులకు మాత్రమే పరిమితం కాకుండా పరిశోధనలకు వేదిక కావాలని అన్నారు. ”సైద్ధాంతికపరమైన భిన్నాభిప్రాయాలపై చర్చలు జరగాలి. సాంకేతిక పరమైన చర్చలు జరగాలి. వర్సిటీలు, విద్యాలయాల్లో సిద్ధాంతపరమైన పోరాటాలు, సామాజిక చైతన్య ఉద్యమాలు లేని కారణంగా చిన్న చిన్న కాలేజీల్లో కూడా విద్యార్థులు గంజాయి సేవించడం లాంటి వ్యసనాల బారిన పడుతున్నారు. ఇది మంచి పరిణామం కాదు” అని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాలయాలు విద్యతో పాటు దేశానికి నాయకత్వం వహించే నిపుణులను తయారు చేయాలని ఆకాంక్షించారు

**ఓయూలో పోలీసులు కనిపించొద్దు..**

ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు కనిపించొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ”నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది. వారి ఉచ్చులో మీరు పడొద్దు. సమస్యలుంటే మాకు చెప్పండి. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టండి. మళ్లీ యూనివర్సిటీకి వచ్చి అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తా.” అని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

**15 రోజుల్లో కోదండరామ్‌కు ఎమ్మెల్సీ**

ప్రొఫెసర్ కోదండరామ్‌పై కుట్ర చేసి సుప్రీంకోర్టుకు వెళ్లి ఆయన ఎమ్మెల్సీ పదవి తొలగించారని సీఎం ఆరోపించారు. మరో 15 రోజుల్లో ఆయన మళ్లీ ఎమ్మెల్సీ అవుతారని సీఎం స్పష్టం చేశారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఆయనకు తమ సర్కార్ సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఆయన పదవి పోయిందని కొంతమంది నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. ”అపోహలకు లోను కాకండి. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు. వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటి వారు. అలాంటివారు మళ్లీ అధికారంలోకి వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు” అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరామ్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మెన్లు, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మండలానికో జన ఔషధి స్టోర్

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులోకి తేవాల్సి ఉందని, దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. ఆరోగ్య రథం ప్రతి పల్లెలోనూ మొబైల్ వైద్య సేవలు అందించాలని చెప్పారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. ఎన్టీఆర్ బేబీ కిట్స్‌ను పరిశీలించిన ఆయన త్వరలోనే దీనిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులతో చికిత్స పొందేందుకు ఆస్పత్రులకు రావడం కంటే అనారోగ్యం పాలవ్వకుండా ముందుగానే జాగ్రత్త పడేలా ప్రజలంతా ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. దీనికోసం యోగా, నేచరోపతిని ప్రోత్సాహించాలని తెలిపారు. యోగా ప్రచార పరిషత్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించాలని తెలిపారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెర్కిన్స్ ఇండియా-ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ ఏర్పాటుపై ఆ కంపెనీల సంస్థల ప్రతినిధులు చంద్రబాబును కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు.

**పలు దేశాల వైద్య నిపుణులుతో సిఎం భేటీ**

ఆసియా పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్‌కు చెందిన వేర్వేరు దేశాల వైద్య నిపుణులు సిఎంతో సోమవారం సమావేశమయ్యారు. వైద్య ఆరోగ్య రంగంలో వినూత్న ఆవిష్కరణల కోసం భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్(బ్రేయిన్) కార్యక్రమాన్ని ప్రారంభించనునట్లు చంద్రబాబు చెప్పారు. అమరావతిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో అంతర్భాగంగా ఈ రీసెర్చ్ ఇన్నోవేషన్ కార్యకలాపాలు ఉంటాయని తెలిపారు. ఏఐ, మెడ్‌టెక్ అలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆసియా పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్, అమెరికాలోని ప్రతిష్టాత్మక స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ సంయుక్త భాగస్వామ్యంలో దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వైద్య, ఆరోగ్య రంగంలో పరిశోధన, శిక్షణ, సాంకేతిక బదిలీ స్టార్టప్, ఇంక్యుబేషన్ తదితర రంగాల్లో సహకరం అందించే అంశంపై గ్లోబల్ నిపుణులు, రాష్ట్రప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రత్యేకించి యూనివర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా ఎయిమ్ ఫౌండేషన్ మధ్య ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంతో వైద్యరంగంలో విప్లవాత్మక ఆవిష్కరణలు సాధ్యమవుతాయని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో త్వరలోనే డిజినెర్వ్ సెంటర్ సేవలను విస్తరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, కమినర్ జి వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు.

## 28 నుంచి 30 వరకు విశాఖలో ‘సేనతో సేనాని’

**విశాఖపట్నం-సూర్య వాస్తవం, ఆగస్టు 25:**

జనసేన రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాలకు విశాఖ వేదిక కానుందని ఆ పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం విశాఖలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి 30 వరకు విశాఖపట్నంలో ‘సేనతో సేనాని’ పేరుతో ఈ సమావేశాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ మూడు రోజులపాటు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమావేశాల్లో పాల్గొంటారని తెలిపారు. 28న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వైఎంసిఏలో సమావేశం జరుగుతుందని తెలిపారు. 29న పార్టీ కోసం మొదటి నుంచీ కష్టపడిన కార్యకర్తలతో సమావేశం ఉంటుందన్నారు. 30న ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వేదికగా 15 వేల మంది కార్యకర్తలతో సమావేశం ఉంటుందని, సాయంత్రం 6 గంటలకు పవన్ ప్రసంగిస్తారని తెలిపారు.

### అమెరికా

# 50 శాతం సుంకాలు...

**- నేడు పీఎంవోలో కీలక సమావేశం - భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా- నేటి నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం**
**- రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు**
**- చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం**

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం, ఆగస్టు 25:** భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) రేపు, అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది.

“చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు” అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### ‘తల్లికి వందనం’ పథకానికి

# నిధులు విడుదల

**- తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులకు మంత్రి నారా లోకేశ్ ఆమోదం**
**- మొత్తం రూ. 325 కోట్లు మంజూరు చేస్తూ లోకేశ్ కీలక నిర్ణయం - ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లులకు ఆర్థిక చేయూత - త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ వేలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట**

**అమరావతి-సూర్య వాస్తవం, ఆగస్టు 25:** ఆంధ్రప్రదేశ్‌లో ‘తల్లికి వందనం’ పథకం అమలులో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరిస్తూ, రూ. 325 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు త్వరలోనే ఆర్థిక సహాయం అందనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ‘తల్లికి వందనం’ పథకాన్ని రూపొందించారు. పేదరికం కారణంగా పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకూడదన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యా రంగంలో తాము చేపడుతున్న సంస్కరణల్లో ఇదొక ముఖ్యమైన భాగమని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తాజాగా విడుదలైన ఈ నిధులతో, పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న లబ్ధిదారులందరికీ త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటమే కాకుండా, వారి కుటుంబాలకు కూడా కొంతమేర ఆర్థిక ఊరట కల్పిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## రేవంత్‌కు లోకల్ సవాల్



తెలంగాణ కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలు సవాల్ గా మారాయి. నిజానికి ఇరవై నెలల కాంగ్రెస్ పాలనకు ఈ ఎన్నికలు ఒక రెఫరెండంగా చూడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుంది. అయితే అవి ఏ మేరకు ప్రజల్లో సంతృప్తి నిచ్చాయన్నది ఈ ఎన్నికల్లో తేలనుంది. ఎందుకంటే గ్రామ స్థాయిలోనూ, పట్టణ, నగర స్థాయిలో జరిగే ఎన్నికలు కావడంతో పాటు పార్టీ గుర్తు ఉన్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా జరగనుండటంతో ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ఇరవై నెలల పరిపాలనకు రెఫరెండంగానే భావించాలి. ఎవరు అవునన్నా... కాదన్నా రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ఈ ఎన్నికలు ప్రజల మూడ్ ను తెలియజేయనున్నాయి.అందులోనూ ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పరిస్థితులు అనుకూలంగా లేవు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారు జాము నుంచి క్యూ లైన్ లో నించుని యూరియా బస్తాల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ఎవరు అవునన్నా కాదన్నా యూరియా కొరత త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రభావం చూపడం ఖాయంగా కనిపిస్తుంది. మరొకవైపు పాలన విషయంలోనూ ప్రజల్లో కొంత అసంతృప్తి ఉందన్నది వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వం కావడంతో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీవైపు చూడాల్సి వస్తుంది. అందుకే రేవంత్ రెడ్డి స్వేచ్ఛగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారందరికీ అందచేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని సొంత పార్టీ నేతలే బయటపెడుతున్నారు. రైతు భరోసా వంటి పథకాలు చేపట్టినా దానిపై యూరియా వచ్చి ఇబ్బందిపెట్టినట్లయింది.  ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి అననుకూల మైన కాలమేనని చెప్పాలి. పల్లె ప్రాంతాల్లో ఇలా ఉంటే హైదరాబాద్ వంటి నగరాల్లో హైడ్రా కూల్చి వేతలు రేవంత్ సర్కార్ పై కొంత మంది ప్రజల్లో అసంతృప్తి ఉంది. అదే సమయంలో మూసీ అభివృద్ధి పథకం కూడా హైదరాబాద్ దాని చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల ఎఫెక్ట్ ఎక్కువగా ఉండే అవకాశముంది. ఇక బీసీ రిజర్వేషన్లను చట్టపరంగా అమలు చేయకుండా పార్టీ పరంగా చేసి ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంది. కానీ బీసీలు ఎంత మేరకు కాంగ్రెస్ కు అండగా నిలబడతారన్నది మాత్రం సందేహమే. ఇక అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతల మధ్య వైరుధ్యాలు, గ్రూపులు కూడా ఈ ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించే అవకాశముంది. అందుకే రేవంత్ రెడ్డికి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలు అంత సులువు కాదన్నది వాస్తవం. మరి గెలిచి పరువు నిలబెట్టుకుంటారా? ఓడి తమ పనితీరును ఇది అని చెప్పదలచుకున్నారా? అన్నది త్వరలోనే తెలియనుంది.

**42 శాతంపై ఏం చేద్దాం**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై మంత్రుల కమిటీ సమావేశమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆదివారం ప్రజాభవన్‌లో జరిగిన  సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ హాజరై, బీసీ రిజర్వే షన్ల అమలుపై ఎలా ముందుకెళ్లాలనే అం శంపై ప్రత్యేక కసరత్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఎలాంటి న్యాయపరమైన వివాదాలు ఏర్పడకుండా సలహా ఇవ్వాల్సిందిగా అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిని ఫోన్‌లో అభిప్రాయం కోరారు. ఇదే అంశంపై సోమవారం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ఢిల్లీలోని  ప్రముఖ న్యాయ కోవిదుల అభిప్రాయం సైతం తీసుకోవాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. కాగా, రాష్ట్రంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయం అంశాలతో ప్రభుత్వం కులగణన చేపట్టిన విషయం తెలిసిందే.ఈ విషయంపై ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు వాగ్దానం కూడా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఓబీసీ కులగణనను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టినట్టు మంత్రుల కమిటీ తెలిపింది. సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్ అండ్ కాస్ట్ సర్వేలో వచ్చిన ఎంపీరికల్ డాటాను శాసనసభలో ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్‌కు పంపా మని మంత్రుల కమిటీ తెలిపింది.ఆ బిల్లు గవర్నర్ నుంచి రాష్ట్రపతి వద్దకు వెళ్లిందని.. ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద 5 నెలలుగా పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. మరోవైపు సెప్టెం బర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుతోనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం గట్టి సంకల్పంతో ఉంది. పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడం, వివరణ ఇవ్వాలంటూ స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై సీఎం చర్చించనున్నారు. ఇక ఓటుచోరీపై కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఆందోళనలో సీఎం రేవంత్‌రెడ్డికి పాల్గొననున్నారు.

# టీడీపీ, జనసేన మధ్య ప్రకాష్ రాజ్ చిచ్చు...







**కాకినాడ – సూర్య వాస్తవం**

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంది. మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే ఉంది. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబుకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. క్షేత్రస్థాయిలో రెండు పార్టీల మధ్య విభేదాలు ఉన్నాయి. కిందిస్థాయితోపాటు ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కొరవడుతోంది. అయినా సరే ఎప్పటికప్పుడు ఇరు పార్టీల అధినేతలు సర్దుబాటు చేస్తూ వస్తున్నారు. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం నడుస్తుందని.. చంద్రబాబు నాయకత్వంలోనే పనిచేస్తామని పవన్ కళ్యాణ్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రానివ్వనని కూడా తేల్చి చెప్పారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందుతోంది. తెలుగుదేశం పార్టీకి బిజెపి అన్ని విధాలా సహకారం అందిస్తోంది. కానీ ఎక్కడో లోలోపల గత అనుభవాల దృష్ట్యా.. పవన్ కళ్యాణ్ ను పట్టుకొని బిజెపి పొలిటికల్ డ్రామాకు తెరతీస్తుందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. సరిగ్గా ఇదే అనుమానం వ్యక్తం చేశారు నటుడు ప్రకాష్ రాజ్. పవన్ కళ్యాణ్ పట్ల చంద్రబాబుకు అనుమానం వచ్చేలా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. అందరూ అనుమానపు చూపులు చూసేలా ఈ ట్వీట్ ఉందిఇటీవల కేంద్ర ప్రభుత్వంఓ వివాదాస్పద బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఏదైనా కేసులో అరెస్ట్ అయిన ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైల్లో ఉంటే.. 31 వ రోజు రాజీనామా చేయకుండా పదవి కోల్పోవాల్సి ఉంటుంది. అటువంటి బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆమోదం పొందాక.. ఉభయసభల్లో చర్చించి సవరణలు తీసుకొచ్చి ఆమోదం పొందాలని బిజెపి అధినాయకత్వం భావిస్తోంది.

ఈ బిల్లు పరిధిలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను చేర్చారు. పారదర్శక పాలన, నేర సంస్కృతిని నియంత్రించేందుకే ఈ సంచలన బిల్లు ప్రవేశపెట్టినట్లు బిజెపి చెబుతోంది. అయితే విపక్ష ముఖ్యమంత్రులను, ప్రభుత్వాలను అచేతనంగా చేసేందుకేనని విపక్షాలు అనుమానిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.అయితే బిజెపి( విధానాలను ఎప్పుడు వ్యతిరేకిస్తుంటాడు నటుడు ప్రకాష్ రాజ్. అయితే ఈ బిల్లును ఏపీ రాజకీయాలతో ముడి పెడుతూ ప్రకాష్ రాజ్ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. మహాప్రభు నాకు చిన్నపాటి సందేహం. ప్రస్తుత ముఖ్యమంత్రిని, మాజీ ముఖ్యమంత్రిని పక్కకు తప్పించి.. మీకు ఇష్టమైన డిప్యూటీ సీఎంను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకేనా ఈ బిల్లు అంటూ ప్రశ్నించారు. ఇది విపరీతంగా వైరల్ అవుతుంది. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును ఏపీ రాజకీయాలకు ముడి పెడుతూ ప్రకాష్ రాజ్ సంధించిన ఈ ప్రశ్న ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో విపరీతమైన చర్చకు దారితీస్తోంది. ప్రస్తుతం చంద్రబాబు, పవన్ మధ్య మంచి బంధం కొనసాగుతోంది. కానీ పవన్ చర్యలపై అనుమానం కలిగేలా, కేంద్రంపై చంద్రబాబుకు సందేహం రేగేలా ప్రకాష్ రాజ్ ట్వీట్ ఉంది. ఇప్పటికే బిజెపి చాలా రాష్ట్రాల్లో మిత్రపక్షాల మధ్య అగాధం రేపింది. ఒక పక్షాన్ని నిలువరించేందుకు మరో మిత్రపక్షంతో కుట్ర చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు చంద్రబాబు విషయంలో సైతం పవన్ తో ఆ పని చేయిస్తుందని అర్థం వచ్చేలా ప్రకాష్ రాజ్ ట్వీట్ ఉంది.

# తప్పుతున్న వైసీపీ అంచనాలు



**విజయవాడ– సూర్య వాస్తవం**

చంద్రబాబు అపర మేధావి. ఎలాంటి పరిస్థితులునైనా తట్టుకోగలరు. ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించగలరు. అపజయం ఎదురైందని కృంగి పోరు. విజయం దక్కిందని విరుచుకుపడరు. గెలుపోటములను సమానంగా తీసుకునే నాయకుడు. అందుకే ఆయన ఈ సక్సెస్ను సాధించారు. 2004లో టిడిపి అధికారం కోల్పోయింది. 2009లో సైతం రెండోసారి పరాజయం చవిచూసింది. ఇక ఆ పార్టీ పని అయిపోయిందని అంతా భావించారు. కానీ 2014లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. 2019లో అయితే ఘోర పరాజయం ఎదురైంది. ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్న చంద్రబాబు ఒకానొక దశలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదురైన పరాభవాన్ని తట్టుకోలేక పోయారు. ఏకంగా రోదించారు. కానీ ఆ రోదన నుంచి పుట్టుకొచ్చిన పట్టుదలతో.. రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి 2024లో ఘన విజయం సాధించారు. కానీ చంద్రబాబుతో పోల్చుకుంటే జగన్మోహన్ రెడ్డికి అనుభవం తక్కువ. ఇప్పుడు కూడా చంద్రబాబును తక్కువగా ఆలోచన చేస్తున్నారు జగన్ మోహన్ రెడ్డి. 2029 మనదేనని చెబుతున్నారు. జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు సోషల్ మీడియా ప్రచారాన్ని వాడుకుంటారు. ఇప్పుడు కూడా ఆయన చేస్తోంది అదే. అమరావతి మునిగిపోయిందని.. వికలాంగుల పింఛన్లు తొలగిస్తున్నారని.. పథకాలు అమలు చేయడం లేదని.. రాష్ట్రంలో పాలన ఘోరంగా ఉందని.. శాంతిభద్రతలకు తీరని విఘాతం కలుగుతోందని.. ఇలా చాలా రకాల ఆరోపణలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ పార్టీ తరఫున ప్రచారం చేస్తూనే ఉన్నారు. కేవలం సోషల్ మీడియా ప్రచారాన్ని మాత్రమే నమ్ముకుంటున్నారు. కానీ దానిని ఎలా తిప్పి కొట్టాలో చంద్రబాబుకు తెలుసు. ప్రస్తుతం చంద్రబాబు చేస్తోంది అదే. ఒక్కమాటలో చెప్పాలంటే జగన్మోహన్ రెడ్డిని ప్రజల్లో ఎలా చులకన చేయాలో ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నారు చంద్రబాబు. దానిని గ్రహించలేకపోతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.సోషల్ మీడియాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారానికి చెక్ చెప్పేందుకు చంద్రబాబు భావిస్తున్నారు. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులను శరవేగంగా జరిపిస్తున్నారు. వచ్చే నెలలో ప్రధాని మోదీని తెప్పించి అమరావతిలోని ఐకానిక్ భవన నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. దానికి మోడీ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నట్లు ఆధారాలతో సహా చూపించగలుగుతున్నారు. ఇంకోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటివి ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా అమలు చేయగలుగుతున్నారు. దీంతో ప్రజల్లో కూడా ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారాలను ఒక పద్ధతి ప్రకారం తిప్పి కొడుతున్నారు. మునిగిపోయింది అమరావతి కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని తేల్చి చెబుతున్నారు. ఇవి ప్రజల్లోకి బలంగా వెళ్తున్నాయి. కానీ వీటిని గుర్తించలేకపోతున్నారు జగన్మోహన్ రెడ్డి. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు సీనియారిటీ, జగన్మోహన్ రెడ్డి అనుభవ లేమి వంటివి స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ట్రంప్ ఎఫెక్ట్...రొయ్యలపై తీవ్ర ప్రభావం





**ఏలూరు– సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ రొయ్యల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ట్రంప్ భారత్ నుంచి ఎగుమతుల సుంకం పెంచడంతో రొయ్యల పెంపకం దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రొయ్యల ఉత్పత్తి, ఎగుమతులలో ప్రధమ స్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా పండించే మొత్తం రొయ్యలలో సుమారు డెబ్భయి శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే ఉత్పత్తి అవుతున్నాయి. రొయ్యలు అంటే ఇష్టపడే వారు ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా ఉండటంతో వీటి ధర కూడా ఎక్కువగా ఉంటుంది. 1990వ దశకం నుంచి రొయ్యలకు అధిక ధర లభించడంతో వాటిని ఉత్పత్తి చేసే చేరువల సంఖ్య కూడా ఎక్కువగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో పంట పొలాలను కూడా రొయ్యల చెరువులుగా మార్చి మరీ ఉత్పత్తి చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాలు రొయ్యల ఉత్పత్తి కేంద్రాలుగా పేరుగాంచాయి. ఈ ఉత్పత్తి ప్రధానంగా అమెరికా, యూరప్, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతుంది.కానీ ఇటీవల అమెరికా ప్రభుత్వం భారతీయ రొయ్యలపై ఇరవై ఐదు శాతం సుంకాన్ని విధించింది. ఇది ఇప్పటికే ఉన్న యాంటీ-డంపింగ్ డ్యూటీలు, కౌంటర్‌వైలింగ్ డ్యూటీలకు అదనంగా ఉండటంతో, మొత్తం రుసుము 30 నుంచి 37 శాతం వరకు పెరిగింది. ఈ భారీ సుంకాల కారణంగా అమెరికా మార్కెట్లో భారత రొయ్యల కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఎక్వడార్, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాలు తక్కువ రుసుములతో రొయ్యలను అమెరికాకు సరఫరా చేస్తుండటంతో వాటినే కొనుగోలు చేస్తున్నారు.. ట్రంప్ సుంకాల ప్రభావం ఆంధ్రప్రదేశ్ లోని రొయ్యల రైతులపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. అమెరికా మార్కెట్లో డిమాండ్ తగ్గిపోవడంతో ఎగుమతిదారులు కొనుగోలు ఆర్డర్లను తగ్గించడంతో రొయ్యల రైతులు ఇబ్బందులు పడుతున్నార. రొయ్యలు మామూలుగా అయితే ఎగుమతి ధర కిలోకు 270 రూపాయల నుంచి 300 రూపాయల వరకు ఉండగా, ఇప్పుడు మరింత పడిపోయింది. దేశీయ మార్కెట్ లోనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు మూడు లక్షల మంది రొయ్యల సాగులో నేరుగా ఉపాధి పొందుతుండగా, ప్యాకింగ్, ప్రాసెసింగ్, ఐస్ తయారీ, రవాణా, ఫీడ్ ఉత్పత్తి వంటి అనుబంధ రంగాల్లో మరికొన్ని లక్షల మంది ఆధారపడుతున్నారు. రొయ్యలకు గిట్టుబాటు ధర లభించకపోతే వీళ్లంతా ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశాలున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరుతున్నారు.

# కేశాపురం హత్య కేసు చేధన నిందితుడు అరెస్ట్

## - మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, ఆగస్టు 25:** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మహిళ హత్య కేసును పోలీసులు విజయవంతంగా చేధించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ సోమవారం మీడియా సమావేశంలో వెల్లడించారు.2025 ఆగస్టు 18న కేశాపురం వీఆర్వో ఎర్రంపల్లి మనీలదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, చిన్నమండెం మండలం దేవలంపేట రిజర్వ్ ఫారెస్ట్‌లోని ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు కేసు నమోదు చేశారు. మొదట బిఎన్ యస్‌యస్ యస్‌యిసి.194 కింద అనుమానాస్పద మరణంగా నమోదు చేసిన ఈ కేసు, దర్యాప్తులో హత్యగా తేలింది అన్నారు. మృతురాలు ముదిమడుగు శ్రీదేవి (వయసు 45), భర్త - కృష్ణమూర్తి,-సవరంపల్లి, స్వగ్రామం - పొన్నెటిపాలెం, మదనపల్లె మండలం. నిందితుడు గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (వయసు 30), తండ్రి శివమల్లప్ప నాయుడు, నివాసం- నాయనవారిపల్లె, మడితాడు పంచాయతీ, సుండుపల్లి మండలం. హత్యకు దారితీసిన కారణం నిందితుడు మరియు మృతురాలు మధ్య కొంతకాలంగా సన్నిహితం ఉంది. నిందితుడు పలు సార్లు డబ్బు అడిగినా, మృతురాలు ఇవ్వలేదు. అదనంగా, గొడవలు వచ్చినప్పుడు మృతురాలు తమ సన్నిహితం గురించి బయట పెడతానని బెదిరించేది. ఈ విషయం బహిర్గతమైతే తన కుటుంబానికి అవమానం కలుగుతుందనే భయంతో, నిందితుడు ఆమెను హత్య చేయాలని పథకం వేసుకున్నాడు.04.08.2025న మృతురాలు నిందితుడికి ఫోన్ చేసి 05.08.2025న కలవాలని కోరింది. 05.08.2025న మృతురాలు బస్సులో గుర్రంకొండకు రాగా, నిందితుడు ఆమేను తన మోటార్‌సైకిల్‌పై తీసుకెళ్లాడు.మార్గమధ్యంలో ఒక పెట్రోల్ బంక్‌లో ఒక బాటిల్‌లో పెట్రోలు కొనుగోలు చేశాడు.ఉదయం 11:20 నుంచి 12:00 మధ్య అడవిలోకి తీసుకెళ్లి, చీరతో గొంతు నులిమి హత్య చేశాడన్నారు.
అనంతరంమృతదేహంపై పెట్రోలు పోసి కాల్చివేశాడు.ఆమె బంగారు గొలుసును తీసుకుని, సుండుపల్లి కీర్తన ఫైనాన్స్ వద్ద రూ. 1,31,000/- కు ముట్టజెప్పి, డబ్బును ఖర్చు చేశాడన్నారు.నిందితుడి కోసం గాలిస్తున్న సమయంలో, అతడు స్వచ్ఛందంగా గ్రామ రెవెన్యూ అధికారి గంగసాని శ్రీనివాసులుకు లొంగిపోయాడు. వీఆర్వో ఆయనను పోలీసులకు అప్పగించగా, 24.08.2025 సాయంత్రం 4:30 గంటలకు అధికారికంగా అరెస్టు చేశారు. ఎస్పీ హెచ్చరిక ఆధారంగా జిల్లా ప్రజలు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, నేరం చేసిన వారు చట్టం నుండి తప్పించుకోలేరని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి రాయచోటి రూరల్ సీఐ ఎన్. వరప్రసాద్, చిన్నమండెం ఎస్ఐ వి.సుధాకర్, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగాడి నాగమ్మకు నివాళులర్పించిన.. బీబేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి




**రాయదుర్గం -సూర్య వాస్తవం, ఆగస్టు 25:** డి హీరేహాళ్ మండలంలోని సింగాడి నాగమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ,నాగమ్మ మృతదేహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు అకాపు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ... సింగాడి కుటుంబానికి అన్ని విధాలుగా, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం సింగాడ కుటుంబ సభ్యులను ఓదార్చి, భగవంతుడు ఆ కుటుం బానికి ధైర్యాన్ని ప్రసాదించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ వన్నూరు స్వామి, మాజీ ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, జాజరకల్లు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సురేష్ యాదవ్, వెంకటేష్ రెడ్డి, కాసిం పీరా , కాపు అనుచరులు, తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ డే






**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, ఆగస్టు 25:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు కళాశాల ఈడీసీ విభాగపు ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవంను పురస్కరి ంచుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, వ్యాపారవేత్తల పాత్ర దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకమని, వారు కేవలం వ్యాపారాన్ని ముందుకు నడపడం మాత్రమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టించి సమాజానికి ఉపాధి కల్పించే శక్తిగా నిలుస్తారని తెలిపారు. ఆధునిక యుగంలో స్టార్టప్‌లు, డిజిటల్ టెక్నాలజీలు, ఇన్నోవేషన్ ఆధారిత వ్యాపారాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థలో విస్తృత స్థాయిలో మార్పులు తీసుకువస్తున్నాయని అన్నారు. “ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవం” ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందని, యువతలో ప్రతిఒక్కరూ వ్యాపార ఆలోచనతో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ మాట్లాడుతూ వ్యాపారవేత్తలు కేవలం వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక వ్యాపారవేత్తల రూపంలో గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, పర్యావరణ సంరక్షణ వంటి రంగాల్లోనూ విశేష సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విజయవంతమైన వ్యాపారవేత్తల అనుభవాలు విన్న విద్యార్థులు భవిష్యత్తులో తమ స్వంత స్టార్టప్‌లు ప్రారంభించాలనే ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించండి

**- నిర్దిష్ట కాల పరిమితిలోగా అర్జీలను పరిష్కరించండి**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, ఆగస్టు 25:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సమా వేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు,రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఏడి సర్వేయర్ భరత్ కుమార్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో నిశితంగా అర్జీలను పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలోగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ,మండల ప్రత్యేక అధికారులు అంగన్వాడి సెంటర్లు, మధ్యాహ్న భోజన పథకం, ఎస్ డబ్ల్యు పిసి, గృహ నిర్మాణ పనులను పర్యవేక్షించి సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరిం చేందుకు కృషి చేయాలని అధికారులకు సూచి ంచారు. **అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌక ర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్:** ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. **పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు:**



1)చిట్వేలు మండలం తుమ్మ కొంద గ్రామానికి చెందిన పుల్లగంటి ఈశ్వరమ్మ తనకు హౌస్ ఫోల్డ్ మ్యాపింగ్ లో ఇతర వ్యక్తుల పేర్లు ఉండటం వల్ల నాకు వితంతు పెన్షన్ మంజూరు కావడం లేదని, పెన్షన్ మంజూరు చేయ వలసిందిగా కోరు తూజిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. 2)వీరబల్లి మండలం గండికోట గ్రామ హరిజనవాడ కు చెందిన ఎం. అంజనమ్మ బియ్యం కార్డు నందు తమ పేరును పునరుద్ధించ వలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 3)మదనపల్లి మండలం వెంకప్ప కోట గ్రామపంచాయతీ పరిధిలోని పున్నూరు వాండ్లపల్లి కు చెందిన ఎస్. జయమ్మ W/O గోపాల్ రెడ్డి రెండు సంవత్సరాలుగా వికలాంగుల పెన్షన్ వస్తుండేదని, ప్రస్తుతం తనకు పెన్షన్ రద్దు అయినట్లు సచివాలయం వారు తెలపడం జరిగిందని, సదరం సర్టిఫికెట్లు 69 శాతం వికలాంగత్వం ఉన్నందున నాకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవిం చుకున్నారు. 4)సంబెపల్లి మండలం నారాయణరెడ్డి గ్రామపంచాయతీ పరిధిలోని సుద్దుల వాండ్లపల్లికు చెందిన ఎం రామచంద్ర తనకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింప చేయవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## పామిడిలో సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ



**పామిడి -సూర్య వాస్తవం, ఆగస్టు 25:** పామిడి పట్టణం పరిధిలోని బీసీసీ రోడ్డు సిపిఐ పార్టీ స్తూపం దగ్గర సోమవారం ఆటో యూనియన్ సిపిఐ పార్టీ నాయ కుల కే రహీం, నాగరాజు, కల్లూరు చౌడప్ప, ఇమాములు, నాగయ్య, కోదండరామిరెడ్డి, ఎరుగుడి రాముడు, సూర్యనారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22/9/2025 శుక్రవారం రాత్రి 10 20 నిమిషాలకు అనారోగ్యంతో మరణించాడు, సిపిఐ పార్టీలో అనేక ఉద్యమాలు చేశారు 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా, ఆ తర్వాత జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించాడు.1962లో వెంకటేశ్వర యూనివర్సిటీ కోసం ఏర్పాటు చేసిన కమిటీ కార్యదర్శిగా పనిచేసి 62 రోజులపాటు సమ్మెకు నాయకత్వం వహించాడు.1964లో కర్నూలులో బీఏ చేసిన ఆయన కళాశాల విద్యార్థి సంఘం ప్రెసిడెంట్?గా ఎన్నికయ్యాడు.1967లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నుంచి ఎల్ఎల్‌బీ పట్టా అందుకొని ఆ తర్వాత హైదరాబాద్ న్యాయ కళాశాలలో చేరిన వారంలోనే విద్యార్థి సంఘం ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించాడు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.1974 నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పనిచేశాడు.1980, 1985లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కొల్లాపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓడిపోయాడు.1994లో కర్నూలులోని డోన్ నియోజకవర్గం నుండి పోటీ చేసి ముఖ్యమంత్రి కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి చేతిలో ఓడిపోయాడు.1998లో నల్గొండ నుండి 12వ లోక్‌సభకు మొదటిసారి ఎన్నికయ్యాడు.2000లో ఆంధ్రప్రదేశ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా నియామకమయ్యారుడు.2004లో నల్గొండ నుండి 14వ లోక్‌సభకు రెండవసారి ఎన్నికయ్యాడు.2012 పట్నాలో జరిగిన జాతీయ మహాసభల్లో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యాడు.2015లో పుదుచ్చేరిలో, 2018లో కొల్లాంలో జరిగిన సీపీఐ మహాసభల్లో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యాడు. 2021 వరకు పదవీకాలం ఉన్నప్పటికీ అనారోగ్య కారణాలతో 2019 జులై 24న స్వయంగా తప్పుకున్నాడు, అని తెలిపారు.

# ఎస్వీఐటీలో రోబోట్‌లు ప్రదర్శన



**రాప్తాడు- సూర్య వాస్తవం, ఆగస్టు 25:** నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో విశేషమైన విజయాలు సాధించవచ్చని కళాశాల చైర్మన్ చైర్మన్ బీ.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు.రాప్తాడు మండల పరిధిలోని హంపాపురం దగ్గర ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఒరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె.ఎన్.టి.యు పులివెందుల మెకానికల్ విభాగాధిపతి మరియు శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యుడు వి.వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే క్రమశిక్షణ పట్టు దలతో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ లక్ష్యనిర్దేశంతో ముందుకు సాగాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు ఎలా విజయం వైపు దారి ఎంచుకోవాలి వాళ్ళ ప్రయాణం ఎలా ఆత్మవిశ్వాసంతో ఉండాలి అనే అంశాలను క్లుప్తంగా వివరించారు. మార్గదర్శకత క్రమశిక్షణ స్వీయా భివృద్ధి వంటి అంశాలపై వివరించారు.అనంతరం స్పెరోనిక్స్ కంపనీ కి చెందిన హ్యూమనాయిడ్ రోబోట్‌ల ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు వాటిని ఆసక్తిగా పరిశీలించి వాటితో పరస్పర చర్యల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.బీ.ఆర్. శర్మ చైర్మన్ బీ.వి.కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి కళాశాల ఎం.డి. వెన్నెపూస రమాకాంత్ రెడ్డి ప్రిన్సిపల్ డా.టి.విష్ణు వర్ధన్ హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ ఏ.చంద్రబాబు ఇతర అధ్యాపకులు విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుత్తిలో నేడు కౌన్సిల్ సమావేశం



**గుత్తి-సూర్య వాస్తవం, ఆగస్టు 25 :** గుత్తి మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నేడు అనగా మంగళవారం ఉదయం చైర్మన్ వన్నూరు బి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించబడునని మున్సిపల్ కమి షనర్ జబ్బర్ మియా సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. కమిషనర్ జబ్బర్ మియా మాట్లాడుతూ.. నేటి నిర్వహించే కౌన్సిల్ సమా వేశానికి కౌన్సిలర్లు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరు కావాలని తమ వార్డులో నెలకొన్న సమస్య లను తమ దృష్టికి తీసుకురావాల ని తెలిపారు.

### ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఉపాధ్యక్షుడు

## కాపు రామచంద్రారెడ్డికి ఘన సన్మానం





**రాయదుర్గం -సూర్య వాస్తవం, ఆగష్టు 25 :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డికి బళ్లారి నగరంలో సోమవారం మల్లమ్మ పిరమిడ్ ధ్యాన కేంద్రంలో వీర శైవ లింగాయత్ సమాజం ఘన సన్మానం చేశారు. బళ్లారి పట్టణంలో తాళ్లూరు రోడ్డు శ్రీ హేమరెడ్డి మల్లమ్మ పిరమిడ్ వీరశైవ లింగా యతుల కులస్తుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది అయ్యప్ప, సిరిగేరి పన్నరాజు, లింగాయత కులస్తులు మాట్లాడుతూ... కేంద్ర ప్రధాని నరేంద్ర మోడీ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఏ పార్టీలో ఉన్న అంకిత భావంతో పనిచేయడంతో గుర్తించి ఉపాధ్యక్షుల పదవి ఇచ్చినందుకు భారతీయ జనతా పార్టీ లింగాయత కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రవ ంలో వీరసేవ లింగాయత్ రెడ్డి సమాజం, ప్రముఖ న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, బిజెపి నాయకులు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులకు ఘన సన్మానం చేశారు.

## వినాయక చవితి విగ్రహాల మండపాలకు అనుమతులు తప్పనిసరి

### -మండల ప్రజలు పోలీసుల సేవలు వినియోగించుకోవాలి



**చెన్నూరు -సూర్య వాస్తవం,ఆగస్టు 25:** వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాలు పెట్టుకోవడానికి అలాగే మండ పాలకు సంబంధించి అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని వీటికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని సీఐ ఎం కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మం డల పరిధిలోని ప్రజలు ఎలాంటి ఖర్చు లేకుండా పోలీసు సేవలు వినియోగి ంచుకోవాలని తెలిపారు. మండపాల దగ్గర ఊరేగింపు సమయంలో ఎలాంటి అశ్లీల నృత్యాలు చేయరాదని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా రాత్రి 10 గంటలు దాటిన తరువాత ఎలాంటి డీజేలు, మైకులు పెద్దపెద్ద సౌండ్‌లతో పెట్టరాదని ఈ విషయాలను వినాయక చవితి కమిటీ గ్రహించాలని తెలియజేశారు. కులమతాలకతీతంగా వినాయక చవితి పండుగను ప్రజలు జరుపుకోవాలని వినాయక నిమజ్జనం జరిగే రోజు విగ్రహాలను తీసుకొనిపోయే వాహన డ్రైవర్లు ఎట్టి పరిస్థితిల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు. చిన్నపిల్లలను నిమజ్జనం వద్దకు తీసుకు వెళ్లరాదని, నిమజ్జనం చేసేవారు ముందుగా వారి రూట్ మ్యాప్ ను పోలీసులకు తప్పనిసరిగా తెలియజేయాలని,మనం చేసే పండుగ మంచి కోసమై ఉండాలే కానీ చెడు కార్యక్రమాలకు గొడవలకు దారి తీయకూడదని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తమకు సమాచారం ఇస్తే తాము పరిష్కరిం చడానికి తమ సిబ్బందితో అన్ని విధాల మీకు సహకరిస్తామన్నారు. ఎవరైనా అల్లర్లు గలాటాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## శక్తి వ్యాప్ బాలికలకు అవగాహన

**గాండ్లపెంట- సూర్య వాస్తవం, ఆగస్టు 25:** కొందరు యువకులు చెప్పే మోస పూరిత మాటలను నమ్మవద్దని శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ మంజుల సూచించారు. మండలంలోని రెక్క మాను జడ్పీ ఉన్నత పాఠశాల లో సోమవారం నిర్వహించిన శక్తి వ్యాప్ అవగాహన సదస్సులో శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ మంజుల మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు యువకుల మోజులో పడి మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ ఉన్నత చదువులు చదువుకోవాలని సూచి ంచారు. అలాగే యువతులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా బాలికలకు బాల్య వివాహాలు చేయరాదన్నారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఖాదరవల్లి, శక్తి టీం పోలీసులు సౌభాగ్య, చలపతి, తాజు, సౌకత్ ఖాన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




### వినాయక చవితి పండుగను

# శాంతియుతంగా నిర్వహించుకోండి

### - జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, ఆగస్టు 25:** వినాయక చవితి పండుగ సామాజిక సామరస్యానికి ప్రతీక అని... పండుగ సమయంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా సంబంధిత అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్య క్షతన వినాయక చవితి పండుగను శాంతి యుతంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించు కునేందుకు అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి లతో కలిసి శాంతియుత కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సామా జిక సమగ్రతను ప్రతిబింబించే పండుగ అని, ప్రజలు సామరస్యంతో పాల్గొని సాంప్రదా యబద్ధంగా పండుగను నిర్వహించుకోవాలని సూచి ంచారు. పండుగ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు ఉపయో గించకుండా, మట్టి వినాయకులను ప్రోత్సహి ంచాలని పండుగ నిర్వాహకులను కోరారు. నిమజ్జన ఘాట్ల వద్ద లైటింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు, రక్షణ బృందాలు వంటి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదే శించారు. పండుగ రోజుల్లో నిరంతరం విద్యుత్ సౌక ర్యాన్ని కల్పించాలని, పారిశు ధ్యం , మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, అలాగే ఫైర్ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని, తదితర అంశాల్లో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయా సంబంధిత అధికారులను సూచించారు. పండుగ ఉత్సవాల్లో పాల్గొనే ప్రజలు సాంప్రదాయ విలువలను కాపాడుతూ, మిత వ్యయం పాటిస్తూ, ఇతర మతాల భావాలను గౌరవించేలా ప్రవర్తించేలా అవగాహన కల్పించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలని, కలెక్టర్ కార్యాల యంలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అడిషనల్ ఎస్పీ వెంక టాద్రి మాట్లాడుతూ పండుగ సందర్భంలో శాంతి భద్రతలో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రాంతాలలో రాత్రిపూట కమిటీ సభ్యులు ఎవరినైనా వాలంటీర్లను నియమి ంచుకో వాలని వారి జాబితాను సంబం ధిత పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే నిమజ్జనం జరిగే రోజున వాహన డ్రైవర్ బ్రీత్ అనాలసిస్ చేయడం జరుగుతుందని తద్వారా ప్రమాదాలను జరగకుండా చూసేందుకు వీలవుతుందని తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బృందాలను నియమించి పహారాతో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తామన్నారు. ఈ శాంతియుత కమిటీ సమావేశం ద్వారా వినాయక చవితి పండుగను సుఖసంతోషాలతో, శాంతి సామరస్య వాతావరణంలో జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్లు,డిపిఓ, కాలుష్యం నియంత్రణ మండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పండుగ కమిటీ ప్రతినిధులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# రైతుల నడ్డి విరగొట్టిన... కూటమి ప్రభుత్వం

- రైతులకు అందవలసిన యురియా... టిడిపి నాయకుల ఇండ్లకు వెళుతుంది...
- మెట్టు గోవింద రెడ్డి - వికలాంగుల పించన్లు పునరుద్ధించాలి
- రాష్ట్ర ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలి... వైసీపీ ఇన్‌చార్జి మెట్టు గోవిందరెడ్డి



**రాయదుర్గం --సూర్య వాస్తవం, ఆగస్టు 25:** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటామని, అబద్దాల హామీలతో మభ్య పెట్టి అధికారం చేపట్టిన తర్వాత రైతులు సాగులు వేస్తున్న సకాలంలో యూరియా, అందించలేక కూటమి ప్రభుత్వం విఫలమైందని రాయదుర్గం వైసీపీ ఇన్చార్జ్ మెట్టు గోవిందరెడ్డి విమర్శలు గుప్పించారు. పట్టణంలోని వైసీపీ ఇన్చార్జ్ మెట్టు గోవిందరెడ్డి నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మెట్టు గోవిందరెడ్డి ప్రసంగిస్తూ...రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీని వాసులు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ సకాలంలో సాగు చేసుకునే రైతులకు ఇంతవరకు యూరియా అందించక పోవడంతో ఈ నాయకులు విఫలమయ్యారని ఆయన అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో గత సంవత్స రంలో నష్టపోయిన రైతులకు ఇంతవరకు పంట నష్ట పరిహారం అందించలేదన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభు త్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్ట పరిహారము, యూరియా కొరత, రైతులు పంటలు వేసి సకాలంలో అందాల్సిన ఎరువులు మందులు అందకపోవడంతో లక్షల్లో అప్పులు చేసి పంటలు పండించే రైతులు పంట చేతికందక నష్టపోతున్నారన్నారు. రైతులకు అందవలసిన ఎరువులు యూరియా తెలుగుదేశం నాయకులు ఇండ్లకు వెళ్తుంటే, అధికారులు చోద్యం చూస్తున్నారని మండ పడ్డారు. గత ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పెన్షన్లు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎంక్వైరీ పేరుతో దాదాపుగా రాష్ట్రంలో ఐదు లక్షల పెన్షన్లను తొలగించిన ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కుతుందన్నారు. రైతులు పంటలు వేసి అకాలంలో మందులు దొరకక ఇబ్బందులు పడుతుంటే, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కొంతమంది టిడిపి రైతులను వెంటపెట్టుకొని ట్రాక్టర్ ర్యాలీలు, పత్రిక ప్రకటనలు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే తొలగించిన వికలాంగుల పెన్షన్లను పునరుద్ధించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ ద్వారా అందాల్సిన అమౌంట్ అరకొరగా రైతులకు ఇచ్చారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాయదుర్గం వైసీపీ ఇన్చార్జ్ మెట్టు గోవిందరెడ్డి డిమాండ్ చేశారు.

### బాపట్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో

# సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్



**డోన్ -సూర్య వాస్తవం, ఆగస్టు 25:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్ నియమించిన బాపట్ల పార్ల మెంటు ఎన్నికల పరిశీలకులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సోమవారం రోజున బాపట్ల పార్లమెంట్ కమిటీల ఉద్దేశించి బాపట్ల పట్టణంలో బాపట్ల పార్లమెంటు తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు బాపట్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్, మంత్రి గొట్టిపాటి రవికుమార్ ,వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనం దబాబు పరుచూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబ శివరావు , బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ , చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్, బాపట్ల పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు సభ్యులు ఎమ్మెల్సీ పంచమూర్తి అనురాధ, గౌడ కార్పొరేషన్ చైర్మన్‌వీరంకి వెంకట గురు మూర్తి, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు అయినటువంటి రాజశేఖర్‌బాబు, పార్లమెంట్లోని అన్ని నియోజకవర్గాల అబ్జర్వర్లు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ విద్యార్థులు

- ఐఐటీ, నిట్, నీట్‌లో రాష్ట్రం నుంచి 55 మంది ఎంపిక
- సీఎం చంద్రబాబును కలిసి సంతోషాన్ని పంచుకున్న విద్యార్థులు
- వచ్చే ఏడాది నాలుగు రెట్ల ఫలితాలు రావాలని సీఎం ఆకాంక్ష
- సీట్లు పొందిన ఒక్కో విద్యార్థికి ప్రోత్సాహకంగా రూ.లక్ష



**అమరావతి -సూర్య వాస్తవం, ఆగస్టు 25:**
ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదివి ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్‌లో విజయం సాధించిన విద్యార్థులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ సంతోషాన్ని ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ముఖ్యమంత్రి... మరింతగా కష్టపడి ఉన్నత చదువుల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు... రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రోత్సహించండి... స్ఫూర్తినింపండి : 'విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేలా సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలు రూపుదిద్దుకోవాలి. రాష్ట్రంలోని విద్యార్థుల్లో ప్రతిభకు కొదవలేదు. వారికి సరైన వసతులు, ప్రోత్సాహం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీ పడే సత్తా ఉంది. ఇందుకు 55 మంది విద్యార్థులే నిదర్శనం. సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యే విద్యార్థుల సంఖ్య వచ్చే ఏడాదికి నాలుగు రెట్లు పెరగాలి. ఇప్పుడు ర్యాంకులు సాధించిన విద్యార్థులు తాము చదువుకున్న పూర్వ విద్యాసంస్థకు వెళ్లి అక్కడ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలి.' అని ముఖ్యమంత్రి విద్యార్థులతో అన్నారు. 356 మందికి శిక్షణ... 55 మంది ఎంపిక : కర్నూలు జిల్లా చిన్నటేకూరు, ఎన్టీఆర్ జిల్లా కుంటముక్కల, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీ-నీట్ సెంటర్లలో వీరంతా కోచింగ్ తీసుకుని ర్యాంకులు సాధించారు.

ఈ సెంటర్లలో జేఈఈ మెయిన్ అండ్ అడ్వాన్స్‌లో 176 మంది శిక్షణ పొందగా 129 మంది క్వాలిఫై అయ్యారు. నీట్‌కు 180 మంది కోచింగ్ తీసుకోగా 143 మంది క్వాలిఫై అయ్యారు. చివరగా ఐఐటీలో 12 మంది, నిట్‌లో 30 మంది, నీట్ ఎంబీబీఎస్‌లో 13 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. మొత్తం 55 మంది విద్యార్థుల్లో 20 మంది విద్యార్థినులు ఉండటం విశేషం. వీరు కాకుండా బీడీఎస్‌లో మరో 14 మందికి సీట్లు వచ్చే అవకాశం ఉంది. జీఎఫ్‌టీఐ, సెంట్రల్ యూనివర్సిటీల్లో 19 మందికి సీట్లు లభిస్తాయి. ఈ ఏడాది కొత్తగా 7 కోచింగ్ సెంటర్లు :ఈ ఏడాది కొత్తగా మరో 7 ఐఐటీ-నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసే సెంటర్లతో 1,411 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. సమావేశం చివరిలో ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు, ఒక్కో విద్యార్థికి రూ.లక్ష చొప్పున చెక్ స్వయంగా అందించి వారితో విడివిడిగా ఫోటోలు దిగారు. మొత్తం 55 మంది విద్యార్థులకు రూ.55 లక్షలు ఇచ్చారు. విద్యార్థులు అంతా పేదరికం నుంచి వచ్చి ఉత్తమ ప్రతిభ చూపడంతో ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. భుజం తట్టి ఆల్ ది బెస్ట్ చెప్పారు. సమావేశం చివరిలో బోధనా సిబ్బంది, విద్యార్థులు ముఖ్యమంత్రితో గ్రూపు ఫోటో తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.

# మెగా సిటీగా తిరుపతి

- తుడా టవర్స్ వేగవంతం చేయాలి : మంత్రి నారాయణ



**తిరుపతి -సూర్య వాస్తవం, ఆగస్టు 25:**
దినదినాభివృద్ధి చెందుతున్న తిరుపతిని మెగా సిటీగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. తిరుపతి పర్యటనలో భాగంగా సోమవారం తుడా కార్యాలయంలో తుడా టవర్స్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో క్రమశిక్షణ లేకుండా టౌన్‌ప్లానింగ్ చేశారన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించగా అనేక లేఅవుట్లు, భవనాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినట్లు గుర్తించామన్నారు. అందుకే ప్రజలకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్), బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీం (బిపిఎస్) అవకాశాలు కల్పించామని తెలిపారు. తిరుపతిని మెగాసిటీగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించామని, భవిష్యత్ తరాలకు అవసరమైన అభివృద్ధికి అనుగుణంగా నగర నిర్మాణ నిబంధనలను సరళతరం చేశామన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి ప్రాంతాల్లో టిడిఆర్ బాండ్ల సమస్య పెరుగుతోందన్నారు. తణుకు ప్రాంతంలో రూ.50 కోట్ల విలువైన టిడిఆర్ బాండ్లను రూ.750 కోట్లకు జారీ చేశారని, ఇది పెద్ద స్కాం అని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజనీర్లు కృష్ణా రెడ్డి, శ్యాంసుందర్, ఇఇలు రవీంద్ర, తులసి కుమార్, గోమతి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా

**అమరావతి -సూర్య వాస్తవం, ఆగస్టు 25:**



రాష్ట్రానికి 10,800 మెట్రిక్ టన్నుల యూరియాను ఒడిశాలోని థమ్రా పోర్టులో దిగుమతి చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జిఓ ఇచ్చిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యూరియాను యుద్ధ ప్రాతిపదికన పంపాలని అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా గంగవరం పోర్టుకు సెప్టెంబరు 6న 15 వేల మెట్రిక్ టన్నులు, సెప్టెంబరు రెండో వారానికి కాకినాడ పోర్టుకు 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిస్తామని కేంద్రం హామీనిచ్చినట్లు పేర్కొన్నారు.

**ఎరువుల సరఫరాకు ఐఎఫ్ఎంఎస్ విధానం**

రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఫర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఐఎఫ్ఎంఎస్)తో పర్యవేక్షణ కొనసాగుతోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ విధానం వల్ల ఎరువుల అవసరం, సరఫరా, తదితర వివరాలు రియల్ టైమ్‌లో అందుతాయని మరో ప్రకటనలో పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉండగా, ఇప్పటి వరకూ 21.34 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరినట్లు తెలిపారు. అందులో యూరియా, డిఎపి, ఎంఒపి, ఎస్ఎస్‌పి, కాంప్లెక్స్ ఎరువులు కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్రం మొత్తం రైతుల అవసరాలను బట్టి జిల్లాల వారీ సరఫరాను సక్రమంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ ఉంచినట్లు పేర్కొన్నారు. ఇంకా 79,633 మెట్రిక్ టన్నులు డిపోల్లో నిల్వ ఉండగా, అవసరమైన ప్రాంతాలకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకూ కేంద్రం 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల కేటాయించగా, అందులో 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 47 వేల మెట్రిక్ టన్నులు రాబోతున్నట్లు తెలిపారు. ఆగస్టు నెలలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 75 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి వచ్చాయని, మరో 90 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు రావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల జారీ

- లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- తొలి విడతలో తొమ్మిది జిల్లాల్లో పంపిణీ



**అమరావతి -సూర్య వాస్తవం, ఆగస్టు 25:**
రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సోమవారం ప్రారంభమైంది. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ లక్ష్మీనగర్, కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పోరంకి బిజెఆర్ నగర్లలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. పలువురు ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులకు కార్డులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ తొలివిడతలో రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో 1.46 కుటుంబాలకు సెప్టెంబర్ 15లోపు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 5.90 లక్షల మందికి, కృష్ణా జిల్లాలో 5.17 లక్షల మంది అంద జేస్తున్నాని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4.42 కోట్ల పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. స్మార్ట్ రైస్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ సరుకులు పొందవచ్చని, కార్డులోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే లబ్ధిదారుడు ఎప్పుడు సరుకులు తీసుకున్నాడో సమాచారం వెంటనే ప్రభుత్వానికి చేరుతుందని వివరించారు. చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కొత్తవారికి, చిరునామా మార్చిన వారికి కూడా స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలోని 29,797 చౌక ధరల దుకాణాల ద్వారా కందిపప్పు, పామాయిల్, గోధుమలను ప్రజలకు అవసరాన్ని బట్టి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇ-పోస్ మిషన్లను అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. కొండిపాంతాలు, దూరప్రాంతాల వారికి సబ్-రేషన్ డిపోల ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తున్నట్టు తెలిపారు. కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం స్థానిక సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పరిశీలించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఏవైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967 ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో విజయవాడ తూర్పు, పెనమలూరు ఎంఎల్ఎలు గద్దె రామ్మోహనరావు, బోడే ప్రసాద్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తదితరులు పాల్గొన్నారు.

**స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణకు రూ.8 కోట్ల నిధులు**

రాష్ట్ర వ్యాప్తంగా 1,46,21,223 ఉన్న రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్‌కార్డుల ముద్రణకు ప్రభుత్వం రూ.8 కోట్ల నిధులు మంజూరుకు పరిపాలనాపరమైన అనుమతులిచ్చింది. ఈ మేరకు సోమవారం జిఓ ఆర్‌టి నెంబరు 56ను విడుదల చేసింది. కొత్త కార్డులు నిరంతరంగా ముద్రించబడతాయని జిఓలో స్పష్టంగా పేర్కొంది.

# ఏపీకి మరో ప్రతిష్టాత్మక సంస్థ




**విజయవాడ -సూర్య వాస్తవం, ఆగస్టు 25:**
ఏపీలో మరో ప్రతిష్టాత్మక సంస్థ కొలువుదీరనుంది. రాష్టంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం విజయవాడ సమీపంలో భూములను అన్వేషిస్తున్నారు. 15 ఎకరాల్లో ఈ ప్రాంగణం ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు మనదేశంలో ఇప్పటి వరకూ రెండుచోట్ల మాత్రమే ఐఐపీఎం ప్రాంగణాలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటయ్యేది మూడోది కానుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ప్రతిష్టాత్మక సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఏపీలో కొలువుదీరనున్నట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐఐపీఎం) ఏపీలో తమ బ్రాంచిని నెలకొల్పనున్నట్లు సమాచారం. విజయవాడలో ఇందుకు అనువైన భూమిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. విజయవాడకు సమీపంలో 15 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించిన అనంతరం.. భవన నిర్మాణాల కోసం కేంద్రం నిధులు కేటాయించనుంది.మరోవైపు ప్రస్తుతం మన దేశంలో రెండు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటైతే మూడోది కానుంది. కర్ణాటక, అస్సాం రాష్ట్రాలలో మాత్రమే ఐఐపీఎంలు ఉండగా.. తాజా ప్రతిపాదనలు ఫలించి కార్యరూపం దాల్చితే ఆంధ్రప్రదేశ్ కూడా వాటి సరసన చేరనుంది. మరోవైపు ఏపీ ప్రభుత్వం విజయవాడలో ఐఐపీఎం కోసం భూమి కేటాయించి.. అందులో నిర్మాణాలు జరిగేందుకు కొంచెం సమయం పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అప్పటి వరకూ ట్రైనింగ్, రీసెర్చ్ కార్యకలాపాల కోసం విజయవాడలో ఓ భవనంలో ఆఫీస్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా అగ్రికల్చరల్ ఎగ్జిపోర్టు బిజినెస్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, అగ్రి బిజినెస్ అండ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులలో బోధన జరగనుంది. యూజీ, పీజీ రెండు విభాగాల్లో కోర్సులు ఉంటాయి. ఏపీలో ఏర్పాటు చేసే ఐఐపీఎం ప్రాంగణంలో అండర్ గ్రాడ్యుయేట్‌లో 60, పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయని అధికారులు చెప్తున్నారు.1993లో బెంగళూరులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ స్థాపించారు. ఆగ్రోబిజినెస్, ప్లాంటేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రికల్చరల్ ఎగ్జిపోర్ట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అందిస్తూ ఉంటుంది. వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రత్యేక ప్రొఫెషనల్స్‌ను తయారు చేయడం దీని ఏర్పాటు వెనుక ఉద్దేశం.



## కార్మికుల పట్ల
# మానవత్వాన్ని ప్రదర్శించండి

### -నిర్మాతలకు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి సూచన

'తెలుగు సినిమా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల పట్ల మానవత్వాన్ని ప్రదర్శించండి. వారి మంచీ-చెడులను చూసుకోవాల్సిన బాధ్యత కూడా మీదే. త్వరలోనే కార్మికులతో కూడా భేటీ అవుతా. సినీ పరిశ్రమకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది. పరిశ్రమలోని అందరూ బాగుంటేనే మంచి జరుగుతుంది. ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అనే భావన ఉంటే అభివృద్ధి సాధించలేము. అందరూ కల్సి కష్టతపడితేనే పరిశ్రమ అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది. అందుకనే నా వంతుగా కార్మికులు-మీ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించా. తెలంగాణా ప్రభుత్వం నుంచి ఇండిస్టీకి పూర్తి సహకారం ఉంటుంది. పరిశ్రమలోకి కొత్తగా వచ్చే వారికి నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలి. తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లింది. పరిశ్రమలో వివాదం వద్దనే కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపించా. నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి ఓ పాలసీ తీసుకొస్తే బాగుంటుంది. సినీ కార్మికులను, నిర్మాతలను మా ప్రభుత్వం కాపాడుకుంటుంది. సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం. పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించబోదు. పరిశ్రమ విషయంలో నేను న్యూట్రల్‌గా ఉంటా.

హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ సినిమాల షఊటింగ్ కూడా జరుగుతున్నాయి. తెలుగు చిత్రాల షఊటింగ్ ఎక్కువగా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలి. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమని ఉంచడమే నా ధ్యేయం' అని తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తనను కలిసి నిర్మాతలతో ఆయన కాసేపు మాట్లాడారు. సిఎంను కలిసిన వారిలో దిల్‌రాజు, అల్లు అరవింద్, సురేష్‌బాబు, డివివి దానయ్య, త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, కొరటాల శివ, సందీప్‌రెడ్డి వంగా, అనిల్ రావిపూడి తదితరులు ఉన్నారు.

# బాలకృష్ణ మరో సీక్వెల్ చేస్తారా..?



నందమూరి బాలకృష్ణ అఖండ సూపర్ హిట్ కావడంతో బోయపాటి దర్శకత్వంలో అఖండ 2 సైతం చేసిన విషయం తెల్సిందే. బాలయ్య, బోయపాటి కాంబోలో ఇప్పటికే వచ్చిన సినిమాలు భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. సింహా, లెజెండ్, అఖండ సినిమాలు భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో అఖండ కు సీక్వెల్‌గా రూపొందిన అఖండ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సీక్వెల్ హిట్ అయితే బాలకృష్ణ నుంచి మరిన్ని సీక్వెల్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇటీవల బాలకృష్ణ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 'వీర సింహారెడ్డి' సినిమాను చేసిన విషయం తెల్సిందే. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో మరో సినిమాను వీరిద్దరూ కలిసి చేయబోతున్నారు. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబో.. వీర సింహారెడ్డి సినిమా తర్వాత గోపీచంద్ మలినేని ఇండస్ట్రీ వర్గాల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకున్నాడు. ఆ సినిమా హిట్ కావడంతో ఏకంగా బాలీవుడ్ నుంచి కూడా ఆఫర్ దక్కించుకున్నాడు. ఇప్పుడు మళ్లీ బాలకృష్ణ పిలిచి మరీ ఆఫర్ ఇచ్చారు అంటూ వార్తలు వస్తున్నాయి. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా సినిమా కన్ఫర్మ్ అయింది. దసరా కానుకగా ఆ సినిమాను ప్రారంభించబోతున్నట్లు తెలుస్తోంది. పూజా కార్యక్రమాలు జరిపేందుకు గాను ఏర్పాట్లు జరుపుతున్నారు అంటూ వార్తలు వస్తున్నాయి. ఈ లోపు గోపీచంద్, బాలకృష్ణ కాంబోలో రూపొందబోతున్న సినిమా వీర సింహారెడ్డి సినిమాకు సీక్వెల్ అంటూ తెగ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. వీర సింహారెడ్డి పాత్రను కంటిన్యూ చేస్తూ కొన్ని పాత్రలను కంటిన్యూ చేస్తూ కొత్త కథతో ఈ సినిమాను రూపొందించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

పైగా ఆయన సన్నిహితులు వీర సింహారెడ్డికి ప్రస్తుతం గోపీచంద్ మలినేని రెడీ చేస్తున్న స్క్రిప్ట్‌కి సంబంధం లేదు అంటున్నారు. బాలకృష్ణ చేసిన హిట్ మూవీ వీర సింహారెడ్డి కి సీక్వెల్ చేసే స్కోప్ లేదని, పుకార్లు పుట్టించవద్దు అంటూ కొందరు అంటున్నారు. అయితే దర్శకుడు తలుచుకుంటూ సీక్వెల్‌ను క్రియేట్ చేయడం పెద్ద కష్టం అయిన పని ఏం కాదు. అందుకే ఇప్పుడు జనాలు సీక్వెల్ కోసం ఎదురు చూస్తున్నారు. సీక్వెల్ ట్రెండ్ నడుస్తుంది కనుక వీర సింహారెడ్డి సినిమాకు సీక్వెల్ చేయడం అనేది మంచి ఆలోచన అని, ఆ మంచి ఆలోచన గోపీచంద్ మలినేని చేస్తే ఖచ్చితంగా హిట్ కొట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అంటూ సినీ విశ్లేషకులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# పసిడితో మెరిసిన మీరాబాయి



### కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్స్



**అహ్మదాబాద్:** భారత స్టార్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చానూ మరో పతకంతో మెరిసింది. కామన్‌వెల్త్ ఛాంపియన్‌షిప్స్‌లో రికార్డు బ్రేకింగ్ ప్రదర్శన తో స్వర్ణం కొల్లగొట్టింది. సోమవారం జరిగిన 48 కిలోల విభాగం ఫైనల్లో మీరాభాయి 193 కిలోలు ఎత్తి పసిడి పతకం పట్టేసింది. వరల్డ్ ఛాంపియన్ షిప్స్‌లో సత్తా చాటాలనుకుంటున్న మీరాకు ఈ విజయం బూస్ట్‌లా ఉపయోగ పడనుంది. పారిస్ ఒలింపిక్స్‌లో నిరాశపరిచిన మీరాబాయి ఏడాది కాలంగా వెయిట్ లిఫ్టింగ్‌కు దూరంగా ఉంది. కామన్‌వెల్త్ ఛాంపియన్‌షిప్స్ కోసం మళ్లీ బరువులు ఎత్తిన ఆమె తన శక్తికి మించిన ప్రదర్శన కనబరచా లనుకుంది. తొలి ప్రయత్నంలో 84 కిలోలు ఎత్తిన మీరా.. రెండోసారి ఏకంగా 109 కిలోలు ఎత్తి విజేతగా నిలిచింది. 'స్వర్ణ పతకం గెలుపొందడం చాలా సంతోషంగా ఉంది. ఏడాది తర్వాత సొంతగడ్డపై గోల్డ్ మెడల్ సాధించ డం ఎంతో ప్రత్యేకంగా ఉంది. ప్రేక్షకులు ఇచ్చిన మద్దతు కొండంత బలాన్నిచ్చింది. నిరంతర శ్రమ వల్లనే ఈ విజయం సాధ్యమైంది. నా కోచ్ సూచనలు, దేశ ప్రజల మద్దతు నాకు ఎంతో ప్రేరణ ఇచ్చాయి. మరింత ఆత్మవిశ్వాసంతో అక్టోబర్‌లో జరుగబోయే ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ పోటీలకు సిద్ధమవుతాం' అని మీరాబాయి తెలిపింది. మలేషియా కు చెందిన ఇరెనే హెన్రీకి రజతం, నికోలే రాబర్ట్స్(వేల్స్)కు కాంస్యం దక్కాయి.

# నీరు దండాకు స్వర్ణం

### - మనుకు తృటిలో చేజారిన పతకం- ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్



**తాష్కెంట్(కజకిస్తాన్):** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ మహిళల ట్రాప్‌లో నీరు దండా స్వర్ణ పతకంతో మెరిసింది. సోమవారం జరిగిన ట్రాప్ షూటింగ్‌లో నీరు దండా బంగారు పతకం చేజిక్కించుకోగా.. అషిమా అహ్లాహత్ కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఫైనల్లో నీరు దండా 43పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. ఖతారుక చెందిన బాసిల్ రే(37), అషిమా(29) వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. అంతకుముందు ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన మను భాకర్ మహిళల 25మీ. పిస్టల్ విభాగంలో నాల్గోస్థానంలో నిలిచి తృటిలో పతకాన్ని చేజార్చుకుంది. కాంటినెంటల్ టోర్నీలో జూనియర్ ఈవెంట్‌ను భారతజట్టు కైవసం చేసుకుంది. ఇక మహిళల ట్రాప్ టీమ్ విభాగంలో భారత 319పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. చైనా, కువైట్ ఆ తర్వాత స్థానాల్లో నిలిచాయి. షూట్-ఆఫ్‌లో నీరు, అషిమా ఐదు, ఆరో స్థానాలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు. ఇటలీ వేదికగా జరిగిన షాట్‌గన్ ప్రపంచకప్‌లో ఫైనల్‌కు చేరి నాల్గో స్థానానికే పరిమితమైన నీరు దండా.. ఈసారి ఏకంగా స్వర్ణ పతకంతో మెరవడం విశేషం.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### - లబ్ధిదారుల ఆనందం



**పెళ్లకూరు-సూర్య వాస్తవం, ఆగస్టు 25:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం పెళ్లకూరు మండలంలో ఘనంగా జరిగింది. మండల ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సి. హెచ్. హరికృష్ణ మాట్లాడుతూ..."స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టడం వల్ల లబ్ధిదారులు మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రభుత్వం అందించే సబ్సిడీ సదుపాయాలను పొందగలరు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు -తిరుపతి జిల్లా అధ్యక్షుడు వేలూరు మురళీ కృష్ణారెడ్డి, స్వర్ణముఖి ఆయకట్టు చైర్మన్ దామెర్ల ప్రసాద్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు పేరం రమేష్ నాయుడు, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు కందమూడి శివకుమార్, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యనిర్వాహ కార్యదర్శి దేవారెడ్డి నాగేందర్ రెడ్డి, కాటూరి గోపాల్ రెడ్డి, శిరసానం బేటి చైతన్య కృష్ణారెడ్డి, దువ్వూరు రాకేష్ రెడ్డి, నర్రావుల లోకేష్ నాయుడు, కలవకోలు మునేష్ తదితరులు లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గణేష్ చతుర్థి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి

### - సీఐ జయన్న, ఆర్డీవో భరత్ నాయక్, డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు



**పత్తికొండ టౌన్ -సూర్య వాస్తవం, ఆగస్టు 25:** పత్తికొండ రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో ని గ్రామాలలో ఈ నెల 27 నుండి 29 వరకు నిర్వహిస్తున్న గణేష్ చతుర్థి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని పత్తికొండర సీఐ జయన్న ఆడియో భరత్‌నాయక్ డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు నిర్వాహకులకు తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో వినాయక ఉత్సవ కమిటీ వారికి పండగ నిర్వహణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐ జయన్న, ఆర్డీవో భరత్ నాయక్ డిప్యూటీ ఎంపీడీవో నరసి ంహులు, నిర్వాహకులకు పండగ ఎలా నిర్వహించాలి అనే విషయంపై సూచనలు తెలియజేశారు. ముఖ్యంగా నిర్వాహకులు వినాయకుని మండపాలు ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ శాఖ అధికారులు సూచనలు సలహాతో విద్యుత్తు మండపాలకి ఉపయోగించుకోవాలని తెలిపారు. అలాగే నిమజ్జన సమయంలో చాలా అతి జాగ్రత్తగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. నిమర్జనం సమయంలో ఒకరు ముందు మరొకరు ముందు అనే పంతాలకు పోకుండా అందరూ సమానంగా పోయే విధంగా చూసుకోవాలని తెలిపారు. నిర్వాహకులు పోలీసుల సూచనలు సలహాలు తప్పక పాటించాలని, లేకపోతే జరిగే పరిణామాలకు నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## వినాయక చవితి విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి

### ఎస్ఐ గోపి



**తనకల్లు-సూర్య వాస్తవం, ఆగస్టు 25:** వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాలు పెట్టుకోవడానికి అలాగే మండపాలకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వీటికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని సబ్ ఇన్స్పెక్టర్ గోపి తెలిపారు, మండల పరిధి లోని ప్రజలు ఎలాంటి ఖర్చు లేకుండా మండల ప్రజలు పోలీసు సేవలు వినియోగించుకోవాలని తెలిపారు మండపాల దగ్గర ఊరేగింపు సమయంలో ఎలాంటి అశ్లీల నృత్యాలు చేయరాదని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. కులమతాలక తీతంగా వినాయక చవితి పండుగను ప్రజలు జరుపుకోవాలని వినాయక నిమజ్జనం జరిగే రోజు విగ్రహాలను తీసుకోనిపోయే వాహన డ్రైవర్లు ఎట్టి పరిస్థితిల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు. చిన్నపిల్లలను నిమజ్జనం వద్దకు తీసుకువెళ్లరాదని, నిమజ్జనం చేసేవారు ముందుగా వారి రూట్ మ్యాప్ ను పోలీసులకు తప్పనిసరిగా తెలియజేయాలని, మనం చేసే పండుగ మంచి కోసమై ఉండాలే కానీ చెడు కార్యక్రమాలకు గొడవలకు దారి తీయకూడదని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తమకు సమాచారం ఇస్తే తాము పరిష్కరించడానికి తమ సిబ్బందితో అన్ని విధాల మీకు సహకరిస్తామన్నారు. ఎవరైనా అల్లర్లు గలాటాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పెన్షనర్ల సంఘం

# నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



**గుత్తి -సూర్య వాస్తవం, ఆగస్టు 25:** గుత్తి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘ నాయకత్వం సూచ నల మేరకు అనంతపురం జిల్లా, గుత్తి తాలూకా యూని ట్ కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ (2025-28 పదవీకాలం) ఈ నెల13వ తారీఖున మొదలై ఈరోజు 24.8.2025 తేదీన నూతన కార్య వర్గము ఏకగ్రీ వంగా ఎన్నిక కాబడినట్లు ఎన్నికల అధికారి/ ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా శాఖ అనంతపురం డి.ప్రభాకర్ ప్రకటి ంచారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిం చిన జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయ రామప్ప ఎన్నికల ప్రక్రియను సవివరంగా తెలి యజేస్తూ ఏకగ్రీవ ఎన్నికల ను ధ్రువీకరించారు. అలాగే ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అ ధ్యక్షులు బి. పెద్దన్న గౌడ్ నూ తన కార్యవర్గముచే ప్రమాణ స్వీకారం శ్రీకారం చేయించా రు.

ఈ సందర్భంగా జిల్లా అ ధ్యక్ష కార్యదర్శులు మాట్లా డుతూ గుత్తి తాలూకా యూ నిట్ నాయకులు నిర్వహిస్తు న్న పలు కార్యక్రమాలను అ భినందిస్తూ ఏకగ్రీవంగా ఎన్ని క కాబడిన వారందరికీ శుభా కాంక్షలు తెలిపారు. అలాగే సమాజ సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలని సూచిం చారు. సంఘం బలోపేతానికి సభ్యత్వ నమోదు అత్యంత అవసరమని, అందుకు పెన్ష నర్స్ ను సంఘ సభ్యులుగా నమోదు చేయుటలో సమిష్టి గా కృషిచేయాలని కోరారు. రాష్ట్ర సంఘము నుండి వె లువడుతున్న పెన్షనర్స్ వ రల్డ్ మాసపత్రిక చందాదారు లుగా కార్యవర్గ సభ్యులంద రూ తప్పకుండా చేరాలని మనవి చేసారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారులు క్రిష్టప్ప, అనంత య్య, జిల్లా సంయుక్త కార్యద ర్శి వరదరాజులు పాల్గొన్నా రు. నూతన కార్యవర్గ సభ్యు లు 1. అధ్యక్షుల కే అబూబక ర్ 2. సహాధ్యక్షులు, స్వర్ణాంబ 3. ఉపాధ్యక్షులు: బి. సెక్షావలి, డి.పి. ఫక్రుద్దీన్, ఎస్ మహబూబ్ సాబ్, ఆర్. స్వామి దాస్, డి. విజయలక్ష్మి 4. కార్యదర్శి: ఎం రామ మో హన్ 5. కోశాధికారి: జె. కు ళ్లాయి బాబు 6. సంయుక్త కా ర్యద ర్శులు: ఆర్. లక్ష్మీనారా యణరెడ్డి, కె. హసన్ అహ్మద్, బి. దేవదాసు, ఎస్ వెంకటేశు లు, ఎం. వెంకటసుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుళ్ల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, ఆగస్టు 25:** లి ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి జరిగిన వివిధ పరీక్షల యందు ఉత్తీర్ణత పొంది కానిస్టేబుల్ ఉద్యోగాలను (సివిల్ మరియు ఏపీఎస్పీ) సాధించిన అభ్యర్థులందరికీ ఈరోజు జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆధ్వర్యంలో డిపిఓ సిబ్బందితో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో సివిల్ , ఏపీఎస్పీ విభాగాలకు ఎంపికైన మొత్తం 488 మంది అభ్యర్థులు వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరవ్వాల్సి ఉండగా 470 మంది అభ్యర్థులు ఈరోజు హాజరయ్యారు. 18 మంది అభ్యర్థులు ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరు కాలేదు.. సివిల్ -278 మంది గానూ 266, ఏపీ ఎస్పీ- 210 మందికి గానూ 204 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు.

**ఈ వెరిఫికేషన్ ప్రక్రియ కోసం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో 10 కౌంటర్లు ఏర్పాటు** ..అభ్యర్థుల విద్యార్హతలు, క్రీడా సర్టిఫికేట్లు, కేటగిరీకి సంబంధించిన ధ్రువపత్రాలు సహా అన్ని అవసరమైన పత్రాలను సక్రమంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్ ఉద్యోగ జీవితానికి ఈ ధ్రువపత్రాల పరిశీలన అత్యంత ముఖ్యమని, పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఏవో రవిరాంనాయక్, సూపరింటెండెంట్ గోపి ,డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



## విగ్రహాలు పెట్టుకోవడానికి అనుమతులు తప్పనిసరి : డీఎస్పీ నారాయణస్వామి



**గాండ్లపెంట -సూర్య వాస్తవం ,ఆగస్టు 25 :** వినాయక చవితి పండుగ సందర్భంగా డి.ఎస్.పి నారాయణస్వామి మాట్లాడుతూ విగ్రహాలు పెట్టుకోవడానికి అలాగే మండపాలకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వీటికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని డి.ఎస్.పి నారాయణస్వామి తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు ఎలాంటి ఖర్చు లేకుండా మండల ప్రజలు పోలీసు సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. మండపాల దగ్గర ఊరేగింపు సమయంలో ఎలాంటి అశ్లీల నృత్యాలు చేయరాదని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా రాత్రి 10 గంటలు దాటిన తరువాత ఎలాంటి డీజేలు, మైకులు పెద్దపెద్ద సౌండ్‌లతో పెట్టరాదని ఈ విషయాలను వినాయక చవితి కమిటీ గ్రహించాలని తెలియజేశారు. కులమతాలకతీతంగా వినాయక చవితి పండుగను ప్రజలు జరుపుకోవాలని వినాయక నిమజ్జనం జరిగే రోజు విగ్రహాలను తీసుకోనిపోయే వాహన డ్రైవర్లు ఎట్టి పరిస్థితిల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు. చిన్నపిల్లలను నిమజ్జనం వద్దకు తీసుకువెళ్లరాదని, నిమజ్జనం చేసేవారు ముందుగా వారి రూట్ మ్యాప్ ను పోలీసులకు తప్పనిసరిగా తెలియజేయాలని, మనం చేసే పండుగ మంచి కోసమై ఉండాలే కానీ చెడు కార్యక్రమాలకు గొడవలకు దారి తీయకూడదని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తమకు సమాచారం ఇస్తే తాము పరిష్కరించడానికి తమ సిబ్బందితో అన్ని విధాల మీకు సహకరిస్తామన్నారు. ఎవరైనా అల్లర్లు గలాటాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగేంద్ర, ఎస్సై రవికుమార్, తాసిల్దార్ బాబురావు, స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు స్థలం పరిశీలన చేసిన కలెక్టర్



**కుప్పం -సూర్య వాస్తవం, ఆగస్ట్ 25:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెలాఖరున కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు సభా వేదిక, హెలీప్యాడ్ కోసం చిత్తూరు జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ అధికారులతో కలిసి సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు పరమసముద్రం చెరువు వద్ద హంద్రీనీవా పనులను పరిశీలించారు. చిత్తూరు కలెక్టర్ తో పాటు ఎస్పీ మణికంఠ, హెచ్ఎన్ఎస్ ఎస్ అధికారులు ఎస్ ఈ, డి ఇ ఇ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అర్బన్ సీఐ శంకరయ్య, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ , కౌన్సిలర్ గణపతి, టిడిపి నాయకులు ప్రతాప్ సింహ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )